కీసరలో నేటి నుంచి బొడ్రాయి పండుగ

కీసర, నవంబర్ 1: కీసర మండల కేంద్రంలో ఈనెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు శ్రీ నాభిశిల బొడ్రాయి పునఃవిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ వాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్ తెలి పారు. కీసర వేదపండితులు వెంపటి ప్రభాకర్‌శర్మ, సాయికిరణ్‌శర్మ, సందీప్‌శర్మల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 2వ తేదీ గురువారం ఉదయం 8గంటలకు గురువందనంతో ప్రారంభమవతుందన్నారు. 5వ తేదీ ఆదివారం బోనాలు ఉంటాయ న్నారు. భక్తులు విచ్చేసి బొడ్రాయి వేడుకలను విజయవంతం చేయా లని కోరారు.

జీడీపీలో ఖనిజ రంగానికి 3శాతం వాటా

జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఆచార్యుడు ఏసీ నారాయణ, అధ్యాపకులు

మేడ్చల్, నవంబర్ 1: దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఖనిజ రంగానికి మూడు శాతం వాటా ఉందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మ గూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సి పాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. కళాశాలలో బుధవారం జాతీయ మైనింగ్ దినోత్సవ సంబురాల్లో భాగంగా మైనింగ్ ఇంజినీర్ల సంఘం ప్రస్తుత, పూర్వ అధికారుల సమక్షంలో రామస్వామి రెడ్డి పతా కావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ జీడీపీలో 3 శాతం స్థానాన్ని ఆక్రమించుకున్న ఖనిజ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నిబ్రుస్ టెక్నాలజీ సంచాలకుడు శుభం బరన్వాల్, హైదరాబాద్ కేంద్ర విశ్వవి ద్యాలయం ఆచార్యుడు ఏసీ నారాయణ వక్తలుగా పాల్గొని, అంటార్కి టికా ప్రాంతంలో పర్యావరణం, భూగర్భ ప్రాంతం, మైనింగ్ రంగంలో డ్రోన్‌ల వినియోగం తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వీడీ రాజగోపాల్, మైనింగ్ హెచ్‌వోడీ శ్రీచంద్రహాస్, విద్యార్థి విభాగ అధ్యక్షుడు శశిప్రీతం, సలహాదారు ప్రదీప్, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతలో ప్రతి విద్యార్థి పాలు పంచుకోవాలి

అనురాగ్ యూనివర్శిటీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్,నవంబర్ 1: దేశ సమైక్యతలో ప్రతి విద్యార్థి పాలు పంచుకోవాలని అనురాగ్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి మల్లేష్ సూచించారు. మండల పరిధి వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సమైక్యత ర్యాలీ, క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఫార్మసీ డీన్ వసుధ భక్షి, ఫార్మసీ విభాగం అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కలిసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.

ఫ్లాగ్ మార్చ్

శామీర్‌పేట, నవంబర్ 1:ఎన్నికల నేపథ్యంలో శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్‌ను శామీర్‌పేట పోలీస్, సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి,ఎస్ఐలు చంద్రశేఖర్, మునీందర్, సిబ్బంది, సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శామీర్‌పేట: జగ్గంగూడలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు.

మయూర కంపెనీ ఎదుట బీఆర్‌టీయూ నిరసన

నిరసన చేస్తున్న బీఆర్‌టీయూ యూనియన్ నాయకులు

మేడ్చల్ రూరల్,నవంబర్ 1: బీఆర్‌టీయూ యూని యన్‌లో చేరిన కార్మికులను వేధిస్తున్న మయూర కంపెనీ మేనేజ్‌మెంట్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా బీఆర్‌టీయూ అధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశాడు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మయూర కంపెనీ ఎదుట బుధవారం బీఆర్‌టీయూ ఆధ్వ ర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు నాలుగు నెలల క్రితం యూ నియన్‌లో చేరడంతో వారిని టార్గెట్ చేస్తూ కంపెనీ మేనేజర్ వీరభద్రరావు, హెచ్ఆర్ జోసఫ్ విధులకు ఇబ్బందులకు గురిచేయడంతో పాటు భౌతికంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వెంటనే యా జమాన్యం స్పందించి కార్మికులకు న్యాయం చేయా లని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు బాలమ ల్లేష్, నర్సింహ, కార్యనిర్వహక కార్యదర్శి శ్రీను, సం యుక్త కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ప్రసా దరావు, కార్మిక నాయకులు మురళి, వెంకట్‌రావు, ధర్మారావు, మహేశ్, వీరాంజనేయులు, వినోద్, హనుమంత్, వెంకటరమణ, నాగార్జున్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ రేంజ్ ఆఫీసర్‌కు డాక్టరేట్

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 1: తెలంగాణకు హరి తహారంపై పరిశోధనలు చేసిన మేడ్చల్ జిల్లా ఉప్పల్ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డికి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఘట్‌కేసర్ మండల పరిధిలోని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణకు హరితహారం కార్య క్రమంపై పరిశోధనలు చేశారు. ఆయన నిర్వహించిన పరిశోధనల కారణంగా ఉత్తమ ఫలితాలు రావటంతో తెలంగాణలో మొదటిసారిగా ఆయనకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్శిటీ 83వ కాన్వకే షన్ కార్యక్రమంలో భాగంగా అడోబ్ ఇంక్ చైర్మన్ అండ్ సీఈవో శంతన్ నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న శ్రీని వాస్ రెడ్డిని అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సన్మా నించి అభినందనలు తెలిపారు.

డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి

జవహర్‌నగర్‌లో గంజాయి పట్టివేత

స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులు

జవహర్‌నగర్, నవంబర్ 1: జవహర్‌నగ ర్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటర్ సైకిల్‌పై అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసు కుని అరెస్ట్ చేశారు. ఈ సంఘటన జవహర్‌న గర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... బాలాజీనగర్‌కు చెందిన చిట్టి బాబు, అర్జున్ గంజాయిని తరలిస్తుండగా పోలీసు తనిఖీల్లో పట్టుకుని 300గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసు కున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చాకచ క్యంగా గంజాయి విక్రేతలను పట్టుకున్న ఎస్సైలు లక్ష్మ ణ్, అనిల్‌కుమార్‌యాదవ్‌లను సీఐ సీతారాం అభినందించారు.

ఉత్తమ ప్రతిభతోనే ..ఉన్నతంగా రాణిస్తారు..

జవహర్‌నగర్, నవంబర్ 1: ఉత్తమ ప్రతిభతోనే ఉన్నతంగా రాణిస్తారని, సీఆర్‌పీఎఫ్ విద్యార్థులు జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికవ్వడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డి. అపర్ణ అన్నారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బుధవారం సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మిల్టన్ దత్త, ఆదిత్య, అభిరాం, ఐనాకుమారి, రషిక్‌లను ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గౌడ్, హెచ్ఎం ఆశాజికుమారి, ఉపా ధ్యాయులు రమణమూర్తి, గోపాలకృష్ణ, వెంకటరాజు, కిశోర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ డి. అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్